ప్రతీ హామీని నెరవేర్చుతాం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్



మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 15 ఫిబ్రవరి, 2026 | పేజీలు :04

# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

**సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.ఎస్ శ్రీనివాస్ రాజ్**

**భీమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ఆర్‌టిసి ఉచిత రవాణా బస్సు ప్రారంభం**

**రాజన్న ఆలయ విస్తరణ పనులను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పరిశీలన**

**ప్రజాపక్షం/వేములవాడ:** రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో అర్చకులు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ కు స్వస్తితో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనం అందించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన ఫోటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.

**ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి..**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ఆర్ అండ్ బీ, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పని వారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. నాణ్యతతో పనులను



పూర్తి చేయాలని సూచించారు. నూతన గోశాల నిర్మాణం, ఇతర అంశాలపై చర్చించారు. ఇప్పుడు ఉన్న గోశాలలో ఎన్ని కోడెలు ఉన్నాయని ఆరా తీశారు. వాటి సంరక్షణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ పనులపై సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేసి వివరించారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వర్, ఎస్ఈ రాములు ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడిపేట గుట్ట శివాలయం గోండు రాజుల కాలం నాటి శిల్పవైభవం

**ప్రజాపక్షం/తిర్యాణి :** కొమురం భీం జిల్లా తిర్యాణి మండలం దట్టమైన అడవుల నడుమ, ఎత్తైన కొండలపై విశాలమైన మైదాన ప్రాంతంలో బిల్వవనం మధ్య వెలిసిన గుడిపేట గుట్ట శివాలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. గొండు పాండుగా చెప్పుకునే కాలంలో గోండ్ వాన రాజ్యంలో అనేక దేవాలయాలు నిర్మించబడగా, వాటిలో ఒకటైన ఈ పురాతన శివాలయం. పరమశివుడు, పార్వతిదేవి, గణపతి, ఆదిశేషుడు, సూర్యదేవుడు, నంధీశ్వరుడు సమేతంగా వెలిసి భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇక్కడ శిల్ప సౌందర్యాలు చెక్కుచెరగని వైభవాన్ని తెలియజేస్తాయి. స్థానిక భక్తుల విశ్వాసం ప్రకారం, ఆదిశంకరుడు కోరుకున్న కోరికలు నెరవేర్చే ఈ స్వామి భక్తులకు భోగభాగ్యాలు ప్రసాదిస్తాడని నమ్మకం. ఎత్తైన కొండల మధ్య తీయని నీరు కలిగిన పుష్కరిణి ఈ ఆలయానికి మరింత పవిత్రతను అందిస్తోంది. గుడి దక్షిణవైపున ఉన్న పురాతన ఆవుల టెట్లు, నాలుగు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉండటం ప్రత్యేక విశేషం.ఈ పవిత్ర క్షేత్రానికి తెలంగాణాతో పాటు మహారాష్ట్ర రాష్ట్రం నుండి, చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలిస్తున్నారు. మహాశివరాత్రి వంటి పర్వదినాలలో ఇక్కడ భారీగా జాతర జరుగుతుంది. ఈ గుడిపేట గుట్ట శివాలయం కేవలం ఆధ్యాత్మిక క్షేత్రమే కాదు చరిత్ర, శిల్పకళ, ప్రకృతి అందాల సమ్మేళనంగా నిలిచిన మహావిశేషం నిలిచాయి. పూజారి భవగంతరావు ఆలయ కమిటి ఛైర్మన్ ఆర్ఎస్ పార్వతిరావు, తులసి వెంకట్‌రావు , ఉపసర్పంచ్ నాందేవ్ తదితరులు ఈ ఆలయాన్ని నడిపిస్తున్నారు.



# అత్యంత వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ గ్రామంలో ఎత్తైన గుట్ట పై ఉన్న శ్రీ నాగముని లింగేశ్వర ఆలయం ప్రసిద్ధ శైవక్షేత్రంఇక్కడ శివుడు నాగముని రూపంలో భక్తులకు దర్శనమిస్తాడు. ఇక్కడ పురాణ చరిత్ర మునీశ్వరులచే పూజలందుకున్న నాగముని లింగేశ్వరస్వామి ఆలయం పేరొందింది.ఈ ఆలయానికి ప్రతీ సోమవారంతో పాటు పౌర్ణమి రోజు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల,పెద్దపల్లి, సిరిసిల్ల భక్తులతో పాటు ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల, లక్షెట్టిపేట, నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కొన్ని వేల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో మునీశ్వరులు తపస్సు చేసి శివలింగానికి ప్రత్యేక పూజలు చేసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.అందుకే ఈ ప్రాంతంలో ఉన్న గుట్టకు మునీశ్వరుల గుట్టగా పేరు గావించడింది. అయితే ఈ ఆలయాన్ని ఎలాంటి సౌకర్యాలు లేక పోవడంతో అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం ప్రత్యేక



చొరవ చూపి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని హబ్సీపూర్ గ్రామస్థులు, భక్తులు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. **హబ్సీపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా మహాశివరాత్రి వేడుకలు :** ఈ ఆలయంలోని లింగేశ్వరుడు అత్యంత శక్తిమంతుడని, భక్తుల కోర్కెలు తీరుస్తాడని నమ్మకం. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరిస్తారు. మహాశివరాత్రి సమయంలో నాలుగు రోజుల పాటు జాతర అత్యంత వైభవంగా జరుపడుతుందని హబ్సీపూర్ గ్రామ ప్రజలు, వారి బంధువులు, చుట్టుపక్కల జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ నాగముని లింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ప్రభుత్వం నిధులు **మంజూరు చేసి పురాతన ఆలయాలను అభివృద్ధి చేయాలి :** దాదాపుగా జగిత్యాల మండలంలో ఇరవైకి పైగా వేల సంవత్సరాల కింది పురాతన ఆలయాలను ఉన్నాయి. కానీ వాటిని ప్రభుత్వం కానీ ప్రజాప్రతినిధులు విస్మరిస్తున్నారని ఆ ఆలయాలను చూస్తేనే తెలుస్తుంది. ఈ పురాతన ఆలయాలను చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సహకారంతో గ్రామ కమిటీలతో నిధులు సమకూర్చుకొని పలు అభివృద్ధి పనులు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పురాతన ఆలయాలను గుర్తించి మరిన్ని నిధులు మంజూరు చేస్తే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించి ఆలయాల అభివృద్ధి కృషి చేయాలని జగిత్యాల మండల, హబ్సీపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జాతర సందర్భంగా ఏర్పాట్లు

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో మహాశివరాత్రి జాతరకు విచ్చేస్తున్న భక్తులకు మంచినీరు అందించాలని ఉద్దేశ్యంతో శనివారం సర్పంచ్ కొలపాక రాధ రాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న బావులు, వాటర్ ట్యాంకులు, మోటార్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, గేట్ వాల్వులు, బోరింగులు మొదలైన వాటిని పనితీరును పరిశీలించి, సమస్య రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. దుబ్బ రాజన్న జాతరకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, బైపాస్ రోడ్లపై మట్టి పోయించి, మరమ్మత్తులు చేపట్టామని అన్నారు. పెంబట్లలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా తొలగిస్తున్నామని, వీధీ దీపాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు విచ్చేస్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా దాతల ద్వారా నిర్వహిస్తున్నారని, అలాగే గ్రామ ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. గ్రామ అభివృద్దిలో బాగంగా మంచినీటి సరఫరాను ప్రధాన అంశంగా తీసుకుని, అన్ని విభాగాలు కలిసి పని చేస్తూ మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు. మాజీ ప్రజా ప్రతినిధులు, విచ్చేసి గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్, ముద్దం చిరంజీవి, మల్లయ్య, రాజేష్, లచ్చం, తేలు విజయ, జ్యోతి, లక్ష్మి, గంగు, శ్రీకాంత్, విడీసి సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు 'శ్రీ భక్త మార్కండేయ విలాసం' నాటక ప్రదర్శన

**ప్రజాపక్షం/ముత్తారం:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో నేడు ఆదివారం సాయంత్రం శ్రీ భక్త మార్కండేయ విలాసం నాటకం, లింగార్చనము నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని రామాంజనేయ భజన మండలి, గురువు పరికిపండ్ల మొగిలి, సమ్మెతో పాటు కళబృందం ఆధ్వర్యంలో ముత్తారం మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణంలో పౌరాణిక నాటక రంగ ప్రియుల కోసం 'శ్రీ భక్త మార్కండేయ విలాసం' నాటకాన్ని ప్రదర్శించనున్నారు. శివ భక్తుడైన మార్కండేయుడు తన భక్తితో యముడిని ఎదిరించి, పరమేశ్వరుని అనుగ్రహంతో సారాంశముతో ముందుకు వెళ్లే ఈ నాటక ప్రదర్శన తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని రామాంజనేయ భక్తమండలి కళాకారులు కోరారు.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు బ్రాహ్మణపల్లి విద్యార్థులు

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన సిఎం కప్‌లో కిక్ బాక్సింగ్ పోటీలో పెద్దపల్లి మండలం బ్రాహ్మనపల్లి శ్రీఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పోటీల్లో అద్భుత ప్రదర్శనతో గెలుపొందిన విద్యార్థులు స్టేట్ లెవెల్‌కు ఎంపికై తమ పాఠశాలకే కాకుండా ఈ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. విద్యార్థుల విజయంలో పాఠశాల కరస్పాండెంట్ చిప్ప భాస్కర్ ప్రోత్సాహం, ప్రిన్సిపాల్ చిప్ప సుజాత మార్గనిర్దేశం, కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్ కఠిన శిక్షణ ముఖ్య కారణమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ పేర్కొన్నారు. గెలుపు పయనంలో అడుగులు వేస్తున్న యువ క్రీడాకారులకు ప్రాంత ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

## జడ్‌సిహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మల్లాపూర్:** ఇటీవల మొగిలిపేట గ్రామంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన రొద్ద వైష్ణవి కి గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం అండగా నిలిచింది. తమ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థి వైష్ణవి ప్రమాదంలో మరణించడం బాధను కలిగించిందని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.తమవంతుగా 13150 రూపాయల నగదును ఆర్థిక సాయం గా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోరమేష్, లక్ష్మన్న, తోట లింగన్న, రాధా విజయ క న్నయ్య, జ్యోతి, రాణితో పాటు విద్యార్థులు ఉన్నారు.

## టాస్క్ మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ ముగింపు




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు 3 వ రోజుకి చేరుకున్నాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవాని విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ పై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే ఇంటర్వ్యూ ఎలా ఫేస్ చేయాలి, ఇంటర్వ్యూ సబ్జెక్ట్స్ పై అవగాహన, మరియు మాట్లాడే విధానం, గ్రూప్ డిస్కషన్ వల్ల ఉపయోగాలు గురించి తెలియజేయడం జరిగింది. టాస్క్ 3 రోజుల శిక్షణలో భాగంగా ఈరోజు ముగింపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా విద్యార్థులు మాట్లాడుతూ మూడు రోజుల మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ టాస్క్ లో లాంగ్వేజ్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, గ్రూప్ డిస్కషన్, జాబ్ ఆపర్చునిటీ, స్పీకింగ్ స్కిల్స్ నేర్చుకున్నామని, ఇంత మంచి అవకాశం కల్పించినందుకు కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మరియు సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవాని విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపి వివిధ రకాల నైపుణ్యాలు ప్రావీణ్యం కల్పించిన సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవాని మేడం కళాశాల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు విద్యార్థులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే .రవీందర్ టాస్క్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కే.కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎబూలియెన్స్ వార్షికోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/కొత్తపల్లి:** నగరంలోని జ్యోతి నగర్ పారమిత ఎక్స్‌ప్లోరికా పాఠశాల ఎబూలియన్స్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు రేకుర్తిలోని ఓ ఫంక్షన్ హాలులో కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు ముఖ్య అతిదిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఎబూలియెన్స్ శీర్షికతో జరిగిన ఈ కార్యక్రమంలో స్వార్ధం, ఆశ. నిస్వార్ధం అనే భావాలను విధ్యార్థులు వినూత్నంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో విధ్యార్థులు సంతోషం యొక్క మూడు రూపాలను ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ ప్రసాద రావు మాట్లాడుతూ ఎక్స్‌ప్లోరికా కేవలం పాఠశాల కాదని, పిల్లల అభివృద్ధికి మంచి వేదిక అన్నారు. నిస్వార్ధ సేవలోనే నిజమైన ఆనందం ఉందని తెలిపారు. డైరెక్టర్లు ప్రసూన, వియుయం ప్రసాద్, రష్మిత, అనూకర్ రావు, రాకేష్, ప్రాచి, వినోద్ రావు, హన్మంతరావు, పాఠశాల ప్రిన్సిపాల్ శర్మిష్ట, ఉపాధ్యాయులు, విధ్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన నిలబడతాం



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** నగరపాలక సంస్థ ఎన్నికల తీర్పును గౌరవిస్తూ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడతామని, నగర ప్రజల సమస్యలపై రాజీపడకుండా పోరాటం కొనసాగిస్తామని బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగర ప్రజల తీర్పును శిరసావహిస్తామని, తమను ఆదరించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పోరేషన్‌లో బిజెపి సాధించిన 30 సీట్లలో 11 మంది మాజీ బిఆర్ఎస్ అభ్యర్థులే ఉన్నారని, ఇతర పార్టీల నేతలను చేర్చుకుని గెలవడం బిజెపి నైతిక విజయం కాదని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇతర మున్సిపాలిటీల్లో బిజెప పరాజయం పాలవ్వడం కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యమేనని ఎద్దేవా చేశారు. మేయర్ ప్రమాణ స్వీకారానికి ముందే బండి సంజయ్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన సంజయ్ అదే పార్టీకి చెందిన వారిని బిజెపిలో ఎలా చేర్చుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి రూ.50 లక్షలు ఖర్చు చేశారని ఆరోపిస్తూ ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వెల్లడించాలన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బిజెపి మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. డివిజన్లలో బిఆర్ఎస్ అభ్యర్థులను లేకుండా చేస్తానని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, రాజకీయ ప్రతీకారం కాకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. బిఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, తౌంటి రాజేందర్, రాచకొండ నరేష్, ఉమాశంకర్, సంపత్ గౌడ్, కిరణ్ కుమార్, దుర్గం శ్రీకాంత్ తదితరులున్నారు.

## సిఎం కప్ జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటిన సరస్వతి

**ప్రజాపక్షం/రామడుగు:** సీఎం కప్ జిల్లాస్థాయి పోటీల్లో మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటినట్లు హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన అండర్29 విభాగం తైక్వాండో పోటీల్లో ఎస్.మణిచరణ్ సిల్వర్ మెడల్, చెస్ జూనియర్ విభాగంలో ఎం.నిహారిక సిల్వర్ మెడల్ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణానికి చెందిన గీత కార్మికుడు బుర్ర ఎల్లయ్య రెండు రోజుల క్రితం తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడిపోగా కుడి భుజం పక్కటెముకలు విరిగాయి. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వారిని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పరామర్శించి వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో వారికి అండగా ఉంటానన్నారు. ఆయన వెంట కొత్తూరి శ్రావణ్, లక్ష్మీపతి, వడ్లూరి అఖిల్, తాడూరి శివ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది హరీష్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ఆ యువకుడ్ని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.త్వరగా కోలుకోవడానికి మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరడానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తో మాట్లాడగా అతనికి మెరుగైన వైద్య చికిత్స అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి తో పాటు చెవులమద్ది గంగాధర్ పాల్గొన్నారు.

## ప్రతిభ పాటవ పరీక్షలో గోదూరు హై స్కూల్ విద్యార్థిని

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని తోట రూప్లాష రాష్ట్రస్థాయిలో 8వ స్థానం సాధించినట్లు మండల విద్యాధికారి బండారి మధు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ విజయం పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని ఆయన అన్నారు. అనంతరం ఎంఈఓ బండారి మధు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు జోగ శివకళ్యాణ్ రూప్లాషను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## మహాశివరాత్రికి ముస్తాబైన సోమేశ్వరాలయం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఎత్తైన కొండపై అతి పురాతన ఆలయంగా వెలసిన పేరొందిన శ్రీ కనక సోమేశ్వర ఆలయం మహాశివరాత్రికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర కొండపై ఉన్న ఆలయాన్ని దివ్య కాంతులతో అందంగా అలంకరించారు. మహాశివరాత్రి సందర్భంగా విచ్చేసి భక్తుల సౌకర్యార్థం కొండపైన, కింది భాగాన సకల సౌకర్యాలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం చోటు చేసుకోకుండా సబ్ డివిజన్ ఏడిఈ అమరేందర్ ప్రత్యేక చొరవతో ఏర్పాట్లను చేశారు.కాగా కొండ కింద ఏర్పాట్లను పోలీసులు శనివారం పరిశీలించారు.

## శివరాత్రి సందర్భంగా వేలాల జాతరకు ప్రత్యేక బస్సులు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల ఆర్టీసి బస్ డిపో నుండి ఆదివారం శివరాత్రి పర్వదినం సందర్భంగా జైపూర్ మండలం వేలాల మల్లన్న జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మంచిర్యాల ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. శివరాత్రి సందర్భంగా పెద్ద ఎత్తున మంచిర్యాలతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు వేలాల మల్లన్న దర్శనార్థం వెళ్తుండటంతో ప్రత్యేకంగా శనివారం మధ్యాహ్నం నుండి బస్సులను నడుపుతున్నట్లు తలిపారు. ప్రత్యేక బస్సులను అవసరానికి తగ్గట్టుగా జాతరకు వెళ్ళి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/నేరడిగొండ :** మహాశివరాత్రి పార్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సవర్గం గ్రామం లో 286 సంవత్సరాల చరిత్ర కల్గిన శైవ క్షేత్రమైన శివాలయంలో పండగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున గ్రామ సర్పంచ్ జాదవ్ కళ్యాణి మహేందర్,భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై వారి మొక్కులను చెల్లించు కోవాలని కొరరు.పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ అప్పగింత



**ప్రజాపక్షం/బాల్కొండ :** సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి ఎస్సై శైలేందర్ శనివారం ఫోన్ అప్పగించారు. మండల పరిధిలోని శ్రీరాంపూర్‌కు చెందిన వికలాంగుడైన శ్రీనివాస్ తన సెల్‌ఫోన్ డిసెంబర్ 16, 2025 న పోగొట్టుకున్నాడని, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సాంకేతిక ఆధారంతో సెల్‌ఫోన్‌ను పట్టుకున్నామన్నారు. బాధితునికి పిఎస్‌లో అప్పగించామని ఎస్సై తెలిపారు.

## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బద్దం ప్రవీన్‌రెడ్డి శనివారం అందజేశామన్నారు. సల్ల నర్సయ్యకు 45 వేలు, గోడికె సందీప్‌కు రూ.21 వేలు, నర్సింగోజి సంతోష్‌కు 19 వేల చెక్కులు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి చొరవతో అందజేశామన్నారు.

## కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలని డిసిపికి బిజెపి ఫిర్యాదు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల ఫలితాల అనంతరం శుక్రవారం కాంగ్రెస్ గుండాలు బిజెపి అభ్యర్థుల పట్ల , కార్యకర్తల పట్ల వ్యవహరించిన తీరు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ మంచిర్యాల డిసిపికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గుండాలు బహిరంగంగా కత్తులతో బిజెపి అభ్యర్థులు, కార్యకర్తల పట్ల తీవ్రమైన బెదిరిపులతో తల్వార్లు, కత్తులతో దాడులకు దిగే ప్రయత్నం చేశారని అన్నారు. బిజెపి అభ్యర్థి డేగ బాపు, వారి కార్యకర్తలపై దాడులకు దిగే ప్రయత్నం చేశారని, హైటెక్‌సిటిలో బిజెపి అభ్యర్థి భర్త సురభి రవి కుటుంబసభ్యులను కాంగ్రెస్ నాయకుడు కిశోర్‌రావు బహిరంగ బెదిరింపులకు దిగారని ఆరోపించారు. హమాలివాడలో 56వ డివిజన్ కార్పోరేటర్ నల్ల శంకర్ వారి అనుచరులతో బిజెపి నాయకులు ఆకుల సంతోష్, సాతిని రాజును బెదిరింపులకు గురి చేశారని అన్నారు. దొరగారిపల్లెలో బిజెపి అభ్యర్థి కార్యకర్తలను బెదిరింపులకు గురి చేశారని అన్నారు. కావలం ఈ డివిజన్‌లలోనే కాకుండా మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌ల పరిధిలోని అన్ని డివిజన్‌లో కాంగ్రెస్ గుండాలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు , కార్యకర్తల పట్లతీవ్రమైనటువంటి బెదిరింపులకు గురిచేస్తు బహిరంగ దాడులకు పాల్పడే విధంగా వ్యవహరించారని డిసిపికి ఫిర్యాదు చేశారు. మంచిర్యాలలో ఉన్న ప్రశాంతమైన వాతావరణం చెడగొట్టి గుండా, రౌడి రాజ్యం చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనకి అడ్డుకట్ట వేసి ఎవరైతే బహిరంగ దాడులకు , బెదిరింపులకు పాల్పడ్డారో వారి పట్ల చర్యలు తీసుకుని ముందు ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన డిసిపికి తెలిపారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ది కృత్రిమ విజయం నైతిక విజయం బిజెపిదే

### ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించింది కేవలం కృత్రిమ విజయమని,అసలైన నైతిక విజయం భారతీయ జనతా పార్టీదేనని బిజేఎల్పీ నేత,ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా బీజేపీ అభ్యర్థులను ఆదరించి ఓట్లు వేసిన నిర్మల్ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలలు తెలిపారు.గత మున్సిపల్ ఎన్నికల్లో కేవలం ఒక్క సీటుతో ప్రయాణాన్ని ప్రారంభించిన బీజేపీ,ఈ ఎన్నికల్లో ఏకంగా 13 సీట్లను కైవసం చేసుకోవడం పార్టీ ఎదుగుదలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్,బీఆర్‌ఎస్,ఎంఐఎం..ఈ మూడు పార్టీలు ఏకమై మేకపోతు గాంభీర్యం ప్రదర్శించాయని మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు.ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేసి 27 వేల ఓట్లు సాధిస్తే,ఒక్క బీజేపీయే ఒంటరిగా 20 వేల 335 ఓట్లు సాధించిందని ఆయన గణాంకాలను వివరించారు.కేవలం మైనార్టీ ఓటు బ్యాంకు అండతోనే కాంగ్రెస్ గెలుపొందిందని విమర్శించారు.రాబోయే జడ్పీటీసీ,ఎంపిటీసీ ఎన్నికల్లోనూ బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి,సీనియర్ నాయకులు రావుల రాంనాథ్,ముత్యం రెడ్డి,శనిగరపు చిన్నయ్య,నారాయణ రెడ్డి,కూన శివకుమార్,సాధాం అరవింద్ తో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఖోఖో పోటీలలో మొదటిస్థానంలో బాల్కొండ బాలికల జట్టు



**ప్రజాపక్షం/బాల్కొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం, శనివారం నియోజకవర్గస్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు మోతెలో జరగగా బాల్కొండ బాలికల జట్టు ఖోఖోలో మొదటి స్థానాన్ని, కబడ్డీ రెండవ స్థానాన్ని, వాలీబాల్ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు పీడీ రాజ్‌కుమార్‌ను అభినందించారు. విద్యార్థినిలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను ఎంపికైన క్రీడాకారులను ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్‌లు అభినందిచారు. పీడీ రాజ్‌కుమార్‌ను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయభాస్కర్‌రెడ్డి, ఎంఈఓలు తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో కూడా బాల్కొండ విద్యార్థినిలు రానించి మండలానికి పేరుప్రఖ్యాతలు తీసుకరావలన్నారు.

## ముస్తాబైన శ్రీ చక్రేశ్వర ఆలయం

**ప్రజాపక్షం/బోధన్:** మహాశివరాత్రిని పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం భక్తుల దర్శనార్థం అందంగా ముస్తాబు అయ్యింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారి చక్రేశ్వర ఆలయ ఈఓ రాములు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లను ఆలయంలో కల్పించారు. శివయ్య దర్శనానికి ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలోని ఏర్పాట్లను పరిశీలించారు. మహాశివరాత్రి జాతర ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు గణేష్ మహారాజ్ మాట్లాడుతూ... మహా శివరాత్రి సందర్భంగా భక్తులు సాంప్రదాయ దుస్తులు వేసుకొని శ్రీ చక్రేశ్వర ఆలయానికి విచ్చేసి ఆ శివయ్య దర్శనాన్ని చేసుకోవాలని కోరారు. తెల్లవారు జామున మూడు గంటల నుంచి స్వామి వారి దర్శనం భక్తులకు కల్పించనున్నట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసే భక్తులు సమయపాలన పాటిస్తూ స్వామి వారి దర్శనం చేసుకోవాలన్నారు. వేకువ జాము నుంచే స్వామి వారికి అభిషేకాలు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ మహారాజ్, బోధన్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ, భక్తులు వినోద్ పట్వారీ, నవీన్ పాల్గొన్నారు.



## సరస్వతి శిశు మందిర్‌లో 48వ వార్షికోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/హాజీపూర్:** హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని చొక్కా రాంపూర్ విద్యారణ్య ఆవాస విద్యాలయం సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా 48వ వార్షికోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ శ్రీనివాస్ రావు హాజరయ్యారు. విద్యార్థులు ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ, విద్యతో పాటు నైతిక విలువలు, వినయం, విధేయతలను అలవర్చుకోవాలని సూచించారు. చిన్ననాటి నుండే ప్రణాళికాబద్దంగా చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, దేశ సేవలో భాగంగా సైన్యంలో చేరే లక్ష్యంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న సరస్వతి విద్యాలయాల ఆచార్యులను అభినందించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్క్రాప్ దొంగతనాన్ని అడ్డుకున్న సెక్యురిటీ సిబ్బందికి ప్రశంసలు



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి కెకె ఓసి గనిలో స్క్రాప్ దొంగతనానికి యత్నించిన దుండగులను అప్రమత్తంగా గుర్తించి దొంగిలించబడిన వస్తువులను స్వాధీనం చేసుకున్న సెక్యూరిటీ సిబ్బందిని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అభినందించారు. ఈ ఘటనలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన పెద్దపల్లి సదానందం సీనియర్ సెక్యూరిటీ గార్డు, మొబైల్ టాస్క్‌ఫోర్స్ సభ్యులకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. గనిలో కంపెనీ ఆస్తులపై కన్నేసిన దుండగులు యత్నాన్ని సమయోచితంగా అడ్డుకోవడంలో సెక్యూరిటీ సిబ్బంది చురుకుదనం ప్రదర్శించారని అన్నారు. కంపెనీ ఆస్తులను కాపాడటం ప్రతీ ఉద్యోగి భాధ్యత అని పేర్కొన్నారు. సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్‌గా ముఖేష్‌గౌడ్

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల ఫలితాలలో విజయం సాధించిన 57వ డివిజన్ కార్పోరేటర్ గాజుల ముఖేష్‌గౌడ్‌ను శనివారం కార్పోరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్‌గా బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల కార్పోరేటర్లను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆద్వర్యంలో కార్పోరేటర్లను ఘనంగా సత్కరించారు. బిజెపి నుండి కార్పోరేటర్లుగా గెలుపొందిన 58వ డివిజన్ కార్పోరేటర్ బొట్ల అనిత, నాల్గవ డివిజన్ కార్పోరేటర్ తోటపల్లి రాజేశ్వరి, ఆరవ డివిజన్ కార్పోరేటర్ వనపర్తి కేత రాకేష్‌లతో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలసర్ బుద్దే సిద్దార్థ, చెన్నూర్ మున్సిపాలిటీ 18 వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంతిరాణి, 18వ వార్డు కౌన్సిలర్ ఎతం శివకృష్ణలను బిజెపి కార్యాలయంలో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై కౌన్సిల్‌లో గళం విప్పి ప్రజల సమస్యల పరిష్కారం , పట్టణ అభివృద్దికి కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సూచించారు.

## ఏడుపాయల మహాజాతరకు సర్వం సిద్ధం

### కళకళలాడుతున్న ఏడుపాయల



**ప్రజాపక్షం/పాపన్నపేట:** తెలంగాణలో రెండవ అతి పెద్ద మహా జాతర ఏడుపాయల.. వనదుర్గాదేవి క్షేత్రంలో వరకు మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు మహా జాతర జరగనున్నది. ఈ జాతరకు సుమారు పది లక్షల మేర భక్తులు వస్తారని అధికారులు అంచనా వేసి భారీ ఏర్పాటు చేశారు. ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో జరుగనున్న మహాజాతరకు రాష్ట్ర,రాషేతర ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో విచ్చేస్తూ ఉంటారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు లక్షల్లో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాల్గొని వెళ్తుంటారు. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. అమ్మవారి ఆలయం రంగురంగు పూలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సింగూర్ నుండి నీటిని విడుదల చేయడంతో మంజీరా నది అమ్మవారి ఆలయం నుండి గలగల పారుతుంది. ప్రత్యేక క్యూ లైన్ లో చలవ పందిళ్లు, వీధిలైట్లు, రంగురంగుల విద్యుత్ దీపాలతో వెల్కమ్ బోర్డులు, స్నానాలకు షవర్ బాతులు, బస్టాండ్ నుండి ఆలయం వరకు మినీ బస్సులు, ప్రసాద కౌంటర్లు, విఐపి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్ లు,భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ లో ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు వివిధ శాఖల అధికారులు జాతరలో విధులు నిర్వహించనున్నారు.

## గ్రామంలో నిఘా నేత్రాలు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** దొంగతనాల నివారణకు, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి నిఘా నేత్రాలు దోహద పడతాయని సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గ్రామ నిధుల నుండి 3 సీసీ కెమెరాలు సుమారు 60 వేల రూపాయల విలువ గల కెమెరాల ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిఘా నేత్రాల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు, దొంగతనాలు వంటి వాటిని అరికట్టవచ్చన్నారు. గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడీ భూపతి రెడ్డి, మ్యాదరి నర్సింలు, పోశెట్టి, పిట్ల రమేష్, వడ్ల యాదగిరి, బోయినీ బాలరాజు తదితరులు ఉన్నారు.



## ఉమామహేశ్వర ఆలయంలో జాతర బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో గల ప్రసిద్ధ ఉమామహేశ్వర ఆలయంలో నేటి నుంచి నిర్వహించే రథోత్సవం, జాతర బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. కుర్నాపల్లి గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించే చిన్న రథోత్సవానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారని ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆలయ ఛైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్న పూజలు నిర్వహించడం జరుగుతుందని,



16న ఉపవాస దీక్షా పరులకు అన్న ప్రసాద వితరణ, 18న శ్రీ ఉమా మహేశ్వరుల కల్యాణం, నాగవెల్లి, 19న సాయంత్రం పెద్ద రథోత్సవం, 20న చక్రతీర్థం, పల్లకి సేవా కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఛైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## సేవాలాల్ జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా సెలవుగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని ఎఐబిఎస్ఎస్ మోపాల్ మండల అధ్యక్షులు బాలునాయక్ కోరారు. దేశంలో 15 కోట్ల జనాభా కలిగి ఉన్న బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల సమాజాభివృద్ధికి చైతన్యానికి బంజారా బిడ్డలను భక్తి మార్గంలో నడిపించేలా చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కృషి చేశారన్నారు. అలాంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని పార్లమెంట్లో సేవాలాల్ మహారాజ్ జయంతి మాట్లాడిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 50 లక్షల జనాభా కలిగి ఉన్న బంజారా గిరిజనులు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15న సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సెలవు దినం లేకపోవటంతో మా ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15న అన్ని పాఠశాలలు కాలేజీలకు అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని మండల అధ్యక్షులు బాలునాయక్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డిని కోరుతుఅన్నమన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జలందర్, నరేష్, హోమ్‌సింగ్, జోర్‌సింగ్, గౌతమ హరిలాల వినోద్, పరశురాం పాల్గొన్నారు.

## బిజెపి అంటే విలువలు కలిగిన పార్టీ

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** కార్పొరేటర్‌లను ఎత్తుకుపోయే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది అని విలువలతో కూడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మునిసిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిజామాబాద్ ప్రజలు బిజెపికి బ్రహ్మాండమైన విజయాన్ని అందించారని మైనార్టీలకు ఎక్కువగా ఉన్నటువంటి నిజామాబాధ్‌లో బిజెపికి 28 స్థానాలలో విజయం సాధించడం గొప్ప విషయమన్నారు.

పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు తమ ఆత్మాబిమానాన్ని చంపుకునేవారని అన్నారు. గతంలో ఎంఐఎం అధినేత అక్బరుద్దీన్ ఓవైసి కాంగ్రెస్‌ను తీవ్రంగా దూషించాడు. ఇప్పుడు అదే పార్టీ మద్దతు నిజామాబాద్‌లో మునిసిపల్ ఛైర్మన్ పదవి కైవసం చేసుకోవటానికి ఏర్పాటయిందన్నారు. రానున్న కాలం బిజెపికి పూర్తి అధికారం ఇస్తారన్న విశ్వాసం ఉందని ఆ దిశగా ప్రజలు తమ యొక్క నిర్ణయాన్ని తెలియజేయటంలో ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. రాబోయే కాలంలో నిజామాబాద్ పేరును ఇందూరు నగరంగా మార్చే వీలుందని అందుకు తమ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపడం జరుగుతుందని నిజామాబాద్ ఇందూరుగా పేరు మార్పు ఖాయమన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, నాయకులు తదితరులున్నారు.

## వేసవిని దృష్టిలో ఉంచుకొని అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మల్లాపూర్ మండల కేంద్రంలో అదనంగా మూడు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు సబ్ డివిజన్ ఏడిఈ అమరేందర్ శనివారం తెలిపారు.100kva ట్రాన్స్ఫార్మర్లు రెండు, ఒకటి 160kva అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించామని, మహాశివరాత్రి జాతర సందర్భంగా కొండకింద ఒక అదనపు 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి మెట్పల్లి డిఈ మధుసూదన్ చేతుల మీదుగా ప్రారంభించమన్నారు. అదే విధంగా జాతర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఏడిఈ అమరేందర్,



ఏఈ వినీత్, లైన్మెన్ రవితేజ,ఆలయ కమిటీ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుకారాం, సభ్యులు జీవన్ రెడ్డి ,తిరుపతి ,రాజం తదితరులున్నారు.

## ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు

### మెదక్ జిల్లా ఎస్‌పి, శ్రీనివాస రావు ఐపీఎస్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 15 నుండి 17 వరకు మూడు రోజులపాటు జరిగే ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్‌పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు, భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసు సిబ్బంది సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. క్యూ లైన్స్ తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్స్ దాటి రాకూడదని అన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని కోరారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించవద్దని హెచ్చరించారు.

## రథోత్సవం ఉరేగింపు రోడ్డు పరిశీలన

**ప్రజాపక్షం/మోర్తాడ్:** రథోత్సవం ఉరేగింపు రోడ్డును మోర్తాడ్ ఎస్సై రాము శనివారం పరిశీలించారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని మోర్తాడ్‌లో రథోత్సవ ఉరేగింపు రోడ్డును పరిశీలించినట్లు ఎస్సై రాము తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర ఆలయం నుంచి ఆదివారం రథోత్సవం, ఉరేగింపుతో చావు గద్దె వరకు తీసుకెళ్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎస్సై రాము, స్థానిక గ్రామ సంఘం సభ్యులతో కలిసి రథోత్సవ ఉరేగింపు రోడ్డు ప్రాంతాలను పరిశీలించారు. చావు గద్దె వద్ద గుంతలు ఉన్న భూమిని వీడీసీ సభ్యులు ట్రాక్టర్ల సహాయంతో చదును వేయించారు. ఈ కార్యక్ర

## గోల్డ్ మెడల్ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని




**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల శ్రీ స్వామి వివేకానంద మిని స్టేడియంలో శనివారం నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో అండర్18 షాట్ పుట్,డిస్కస్ త్రో లో (గర్ల్స్) విభాగంలో చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం నూకపెల్లి మోడల్ స్కూల్ విద్యార్థి సుల్తాన్ వైష్ణవి గోల్డ్ ,సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపల్ ఆదిత్య తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్, పిజికల్ డైరెక్టర్ మల్యాల రమేష్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అభినందించారు. మంలో పోలీస్ సిబ్బంది, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా ఇరుముడి యాత్ర గిరి ప్రదక్షిణ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయం నుండి శివ స్వాములు చేపట్టిన ఇరుముడి యాత్ర శనివారం వైభవంగా కొనసాగింది.శివ స్వాములు నెత్తిన ఇరుముడి ఎత్తుకొని చేపట్టిన యాత్ర ఊరేగింపుగా బయలుదేరి ఆడుతూ పాడుతూ శ్రీ కనక సోమేశ్వర కొండ వరకు సాగింది. తదనంతరం శివ స్వాములు, చిన్న పెద్ద తేడా లేకుండా భక్తులు కాలినడకన గిరి ప్రదక్షణ చేసి స్వామివారిని దర్శించుకున్నారు. శివ స్వాములు స్వామివారికి కొండపైన ఇరుములను సమర్పించి మొక్కులను చెల్లించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొండ కింద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శివదీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ మొదటి విజేత రయాన్

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలలో వెంకట్రావు పేట గ్రామానికి చెందిన రయాన్ మొదటి విజేతగా నిలిచారు. శనివారం జరిగిన పోటీల్లో రయాన్ మొదటి విజేతగా నిలువగా నిర్వాహకులు అభినందించి మెడల్ ను అందించారు.రయాన్ కి చిన్నతనం నుండి క్రీడలు పట్ల ఆసక్తిని పెంచుకొని క్రీడల్లో రాణించడం అభినందనీయమని కొనియాడారు. రయాన్ మొదటి విజేతగా నిలవడంతో పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

